


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 58, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 1, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD







## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

2లో..



## ప్రధానమంత్రితో చిన్నజీయర్ స్వామి భేటీ

3లో..



## పాకిస్థాన్‌కు భారత్ ఝలక్

4లో..



## అండమాన్ నికోబార్ దీవుల్లో ఈడీ సోదాలు

- కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ పాత్రపై ఆరోపణలు

6లో..

# ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్‌కు డెడ్ లైన్

### - సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

- ఈ వ్యవహారంలో మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ
- న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్లపై కచ్చితంగా 3 నెలలకు మించకుండా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం తీర్పులో ఆదేశించింది. పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు కోర్టు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అనే తీరుగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. గతంలో అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకరే మూడు నెలల్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తీర్పు ఇవ్వడంతో ఈ అంశంపై ఉత్కంఠ వీడలేదు. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్ లో ఉంచుకోవడం సరికాదని అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడంతో పాటు చర్యలు తీసుకోవాలని సూచించింది. పార్టీ ఫిరాయింపుల చట్టం పై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.



### సీజేఐ బీఆర్ గవాయ్ ఏమన్నారంటే..

ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులు పార్టీల మార్పు ఎన్నో ఏళ్ల నుంచి చర్చకు వస్తోంది. దీన్ని నియంత్రించకపోతే ప్రజాస్వామ్యానికి

2లో..

## టారిఫ్ షాక్‌పై భారత్ వ్యూహం

### - పార్లమెంటులో పీయూష్ గోయల్ ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ఏకపక్షంగా విధించిన 25 శాతం సుంకాలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ గురువారం లోక్‌సభలో సమగ్ర ప్రకటన చేశారు. ఈ టారిఫ్‌ల వల్ల భారతీయ వాణిజ్య రంగంపై పడే ప్రభావం, భవిష్యత్ కార్యాచరణపై


2లో..

# అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా అమరావతి

### - రాజధాని సుందరీకరణ, గ్రీన్ బ్లూ మాస్టర్ ప్లాన్ పై చంద్రబాబు సమీక్ష

అమరావతి (ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం

2లో..



# 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు సిద్ధం కండి

- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు

2లో..



# ఫ్యూచర్ సిటీ పరిధి విస్తరణ

### - ఆ మండలంతో పాటు మరికొన్ని గ్రామాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌కు సమీపంలో ప్రణాళిక చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ' పరిధిని విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం మండలంతో పాటు కందుకూరు మండలంలోని మిగిలిన గ్రామాలను ఈ భారీ ప్రాజెక్టులో విలీనం చేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు

2లో..



## సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కె. బాబురావు
- మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పిటిషన్
- పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న పిటిషనర్

2లో..




## శవాల గుట్టగా ధర్మస్థల

### - అడుగడుగున అస్థిపంజరాలే



**ధర్మస్థల (ప్రశ్న న్యూస్)** ఇది ఒళ్లు గొగుర్పొడిచే ఘటన. దాదాపు దశాబ్దకాలం కిందట జరిగిన ఘోరమైన ఘటన. ఇప్పుడు పశ్చాత్తాపంతో బయట పెట్టిన ఘటన. ఈ ఘటనతో ఒక్కసారిగా ఆ రాష్ట్రం ఉలిక్కి పడింది. ఇంతకీ ఆ ఘటనేంటి ఎక్కడ జరిగింది దశాబ్దాల తర్వాత ఎందుకు బయటపడింది. అది కర్ణాటక రాష్ట్రం ధర్మస్థల, ధర్మస్థల అంటే గుర్తుకొచ్చేది ఆధ్యాత్మిక ప్రాంతం. ఇక్కడ మంజునాథుడు కొలువై ఉంటారు. ఇది దక్షిణ కన్నడ జిల్లాలో ఉంది. ఇలాంటి ఆధ్యాత్మిక ప్రాంతంలో ఒక ఘోరం

2లో..

## ప్రభుత్వం చేతికి కాళేశ్వరం కమిషన్ రిపోర్టు

- జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక సమర్పణ
- సీల్డ్ కవర్‌లో అందజేత
- సంచలన విషయాలుంటాయా..?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కమిషన్ కు ప్రభుత్వం ఇచ్చిన గడువు చివరి రోజున నివేదిక సమర్పించిది. కేసీఆర్ సహా కాళేశ్వరం ప్రాజెక్టులో పాలు పంచుకున్న కీలకమైన వ్యక్తులందరి వాంగ్మూలు తీసుకుని,రికార్డులు పరిశీలించి జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక సిద్ధం చేశారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం ,

3లో..

## ఐవీఎఫ్ కోసం వెళ్తే.. సరోగసీ వైపు మళ్లింపు

### 'సృష్టి' కేసు రిమాండ్‌లో కీలక విషయాలు

- ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత
- సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి మోసం చేసినట్లు అంగీకారం
- రాజస్థాన్ దంపతులను కడా మోసం చేసిన నమ్రత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో జరిగిన దారుణాలు, మోసాలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు

2లో..



## చంద్రబాబు నాటిన విత్తనమే పండుతుంది

- ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీ పరిస్థితులు
- యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు
- నెల్లూరులో జగన్ హెచ్చరిక

**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** జగన్ నెల్లూరు పర్యటన ప్రధాన ఉద్దేశం, రాజకీయ కారణాలతో జైలులో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలవడం మరియు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలపడం. ఈ ఇద్దరు నాయకులపై కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రతీకార చర్యలు చేపట్టిందని వైఎస్ఆర్సీపీ ఆరోపించింది. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై ఇటీవల టీడీపీ మద్దతుదారులు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాలేజ్ డేస్ లో జరిగిన ఘటనను మనసులో పెట్టుకొని పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డిని జైలు పాలు చేశాడు చంద్రబాబు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతూ శాడిస్ట్ గా

3లో..



# భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

## - ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్)** భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ప్రధానమంత్రితో చిన్నజీయర్ స్వామి భేటీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** చిన్నజీయర్ స్వామి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది చివరలో నిర్వహించే ముగింపు వేడుకలకు విశిష్ఠ అతిథిగా హాజరు కావాలని ప్రధానిని సాదరంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి ప్రధానమంత్రి మోదీ సానుకూలంగా స్పందించారు. ఈ భేటీలో, మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా. జూపల్లి రామేశ్వరరావు సైతం పాల్గొన్నారు. ప్రధాని నివాసంలో సుమారు 45 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో చిన్నజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ ప్రముఖులు హైదరాబాద్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం విశేషాలను ప్రధానికి వివరించారు. స్ఫూర్తి కేంద్రం ప్రాంగణంలో కొలువుతీరిన 108 దివ్య దేశాల దేవతామూర్తులకు జరిగే నిత్య కైంకర్యాల గురించి ప్రధానికి తెలియజేశారు. అంతేకాకుండా, జీయర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న నేత్ర విద్యాలయం మరియు ఆయుర్వేద-హోమియో కళాశాలల పురోగతి గురించి కూడా ప్రధాని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక, దైవిక కార్యక్రమాల ద్వారా సమాజంలో భక్తిభావాన్ని పెంపొందిస్తూ, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ ప్రధాని మోదీ ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామిని అభినందించారు. ఈ భేటీ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాముఖ్యతను మరింతగా పెంచింది.

# పాకిస్థాన్‌కు భారత్ ఝలక్

## - చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టును పునఃప్రారంభించడం ద్వారా పాకిస్థాన్‌కు భారత్ అడ్డుకట్ట వేయనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాల నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేసిన తర్వాత భారత్ జమ్ముకశ్మీర్‌లో పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు సిద్ధమవుతోంది. చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఇటీవల అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించింది. ఇదివరకే తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1,856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ. 22 వేల కోట్లు అవుతుందని అంచనా. దీనిని రెండు దశల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. చివరగా పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు కూడా రావడంతో ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది.

# అండమాన్ నికోబార్ దీవుల్లో ఈడీ సోదాలు

## - కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ పాత్రపై ఆరోపణలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అండమాన్ నికోబార్ దీవులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తొలిసారిగా భారీ సోదాలు నిర్వహించింది. అండమాన్ నికోబార్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఏఎన్ఎస్ సీబీ)లో జరిగిన భారీ రుణ మోసానికి సంబంధించి ఈ దాడులు జరిగాయి. ఈ కుంభకోణంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి. గురువారం పోర్ట్ బ్లెయిర్‌తో పాటు మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ దాడులు జరిగాయి. ఈ సోదాల్లో భాగంగా బ్యాంక్ రుణ మంజూరులో పెద్ద ఎత్తున అక్రమాలకు సంబంధించిన కీలక పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈడీ సేకరించిన ఆధారాల ప్రకారం, బ్యాంక్ నిబంధనలను ఉల్లంఘించి అనేక షెల్ కంపెనీలకు మరియు సంస్థలకు రుణాలు మంజూరు చేయబడ్డాయి. కుల్దీప్ రాయ్ శర్మ ప్రయోజనం కోసం సుమారు 15 సంస్థలను సృష్టించి, ఏఎన్ఎస్ సీ బ్యాంక్ నుంచి రూ. 200 కోట్లకు పైగా రుణాలు మోసపూరితంగా పొందారని ఈడీ ఆరోపించింది. ఈ రుణాల్లో గణనీయమైన మొత్తాన్ని నగదు రూపంలో విత్‌డ్రా చేసి, కుల్దీప్ రాయ్ శర్మతో సహా లబ్ధిదారులకు చెల్లించినట్లు తేలింది. కుల్దీప్ రాయ్ శర్మ అండమాన్ నికోబార్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్-చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. అండమాన్ నికోబార్ పోలీసులు క్రైమ్ అండ్ ఎకనామిక్ అఫెన్సెస్ విభాగం నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తులో అనేక ప్రైవేట్ వ్యక్తులు మరియు బ్యాంక్ అధికారులు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ దాడులు అండమాన్ నికోబార్ దీవులలో ఈడీ జరిపిన మొట్టమొదటి ఆపరేషన్ కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సోదాలతో రుణ మోసం కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఫ్యూచర్ సిటీ పరిధి విస్తరణ

మల్ రెడ్డి రంగారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)లు మంత్రి శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని ఆయన నివాసంలో కలిసిన ఈ బృందం ప్రతిపాదన వివరాలను సమర్పించింది. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్ 'ఫ్యూచర్ సిటీ' అనేది కేవలం ఒక గృహనిర్మాణ ప్రాజెక్టు కాదు, ఇది భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఒక ఆధునిక, సుస్థిర పట్టణ అభివృద్ధి ప్రణాళిక. ఇందులో అధునాతన మౌలిక సదుపాయాలు, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, వైద్య సేవలు, పారిశ్రామిక జోన్లు, పర్యావరణ అనుకూల వాతావరణం వంటివి ఉంటాయి. ఈ ప్రాజెక్టు నగరం ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది. ప్రస్తుతం ఈ ఫ్యూచర్ సిటీ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదిస్తున్నారు. మహేశ్వరం, కందుకూరులోని గ్రామాలు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటం విశాలమైన భూమి లభ్యత, భవిష్యత్తులో నగర విస్తరణకు అవకాశం ఉండటం వంటివి ఈ ప్రతిపాదనకు ప్రధాన కారణాలు. ఈ విలీనం జరిగితే, హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు ఆకర్షించబడతాయి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

### ఫార్మాసిటీ భూముల సమస్యలు..

మరోవైపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ, దానితో ముడిపడిన సమస్యలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, కోర్టు కేసులు, ఇతర తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు రెండు, మూడు రోజుల్లో అత్యున్నత సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేఎల్ఆర్ వెల్లడించారు. భూములు సేకరించి రైతులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడంతోనే కోర్టు కేసులు, ప్లాట్ల వివాదాలు తలెత్తాయని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లానని కేఎల్ఆర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడం, రైతులకు న్యాయం చేయడం ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం. ఫార్మాసిటీ వివాదాలు పరిష్కారమైతే, ఫ్యూచర్ సిటీ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత స్పష్టత లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోగానే, ఫ్యూచర్ సిటీ పనులు వేగంగా చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. ఈ రకంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయనే చెప్పుకోవచ్చు.

# ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్‌కు డెడ్ లైన్

ప్రమాదం అని, ప్రజల తీర్పునకు ప్రయోజనం ఉండదన్న వాదనలు ఉన్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై తీర్పును కోర్టులు ఆలస్యంగా ఇవ్వకూడదనే ఉద్దేశంతో స్పీకర్‌కు గతంలోనే అధికారాన్ని ఇచ్చారు. కనుక ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో తీర్పు ఇవ్వలేమని, ఇది కోర్టు ముందున్న అంశమన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 136, 226లకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కిహోటో హొల్లోహన్ కేసును కూడా పరిశీలించాం, న్యాయపరమైన పునఃసమీక్ష పరిమితంగా ఉందని గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధుల పార్టీ మార్పు ప్రజాస్వామ్యానికి ముప్పు అని, వీటిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు, 2024 నవంబర్ 22న తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడాన్ని ఆలస్యం చేయడానికి ప్రయత్నిస్తే వారు తన చర్యలను అడ్డుకుంటున్నారని స్పీకర్ పరిగణించాలని సుప్రీంకోర్టు సూచించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకోవాలని పార్టీ వేసిన పిటిషన్లపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు తీర్పులో ఆ అధికారం శాసనసభ స్పీకర్‌కు ఉందని 3 నెలల్లో చర్యలు ఆదేశించాలని ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# టారిఫ్ షాక్‌పై భారత్ వ్యూహం

పార్లమెంట్‌లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య జరిపిన చర్చల్లో 10 నుంచి 15 శాతం టారిఫ్‌ల గురించే ప్రస్తావన వచ్చిందని, ప్రస్తుత 25 శాతం పెంపు ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికా విధించిన ఈ సుంకాల ప్రభావంపై నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తోందని స్పష్టం చేశారు. దేశీయ పరిశ్రమల భద్రతకు, భారతీయ రైతులు,ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు), పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. "అమెరికాతో నాలుగు రౌండ్ల ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయి. ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి అనేక కీలక సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఆ చర్చలన్నింటిలోనూ దిగుమతులపై 10 నుండి 15 శాతం టారిఫ్ విధించడంపైనే ప్రధానంగా చర్చ జరిగింది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై ఇరు దేశాలు సానుకూలంగానే ఉన్నాయి. పలు వర్చువల్ సమావేశాలు కూడా జరిగాయి. అయినప్పటికీ, తాజా ప్రకటన అంచనాలకు విరుద్ధంగా ఉంది. అయినప్పటికీ, మేము మా దేశీయ పరిశ్రమలను పటిష్ఠంగా రక్షిస్తాం. దేశ ప్రయోజనాల కోసం అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటాం" అని పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి భారత్ 16 శాతం తోడ్పాటు అందిస్తోందని.. ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై కలిగే ప్రభావాలను అంచనా వేస్తున్నామని, అందుకు తగ్గ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

భారత్ భవిష్యత్ లక్ష్యాలపై తన దృఢ సంకల్పాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యక్తం చేశారు. నేడు భారత్ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారే లక్ష్యం వైపు వేగంగా దూసుకుపోతోందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం దేశంలోని పారిశ్రామికవేత్తలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని దేశాన్ని ఆర్థికంగా సురక్షితంగా ఉంచడానికి ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కోవడానికి అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొన్నేళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతామన్నారు. గత కొంతకాలంగా ఎగుమతులు పెరిగాయన్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఆశాదీపంగా ఉందని ఆయన పార్లమెంటులో అభివర్ణించారు. ప్రభుత్వం రైతులు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలను పూర్తిగా రక్షిస్తుందని పేర్కొన్నారు. దేశ వాణిజ్య ప్రయోజనాలకు ఎటువంటి నష్టం కలగకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భారత్ ఇప్పటికే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని.. ఇది భారతీయ ఎగుమతులకు కొత్త ఊపునిచ్చిందని గుర్తి చేశారు. భారత్ ప్రపంచ వాణిజ్యంలో పటిష్టంగా నిలబడుతుందని, దేశ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏ సవాలునైనా ధైర్యంగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు.

### టారిఫ్‌కు ప్రతీకారం తీర్చుకోని భారత్

అమెరికా విధించిన ఈ 25 శాతం టారిఫ్‌కు భారత్ ఎలా ప్రతిస్పందిస్తుందనే దానిపై ప్రభుత్వ వర్గాలు కీలక సమాచారం అందించాయి. ప్రస్తుతానికి భారత్ అమెరికా చర్యకు ప్రతీకారంగా ఎలాంటి ప్రతీకార సుంకాలు విధించదని తెలుస్తోంది. ఈ పరిణామంతో ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని, దీనిని ఓ సవాలుగా స్వీకరిస్తోందని పేర్కొన్నాయి. "ఈ టారిఫ్‌పై ఎలాంటి ప్రతిస్పందన ఉన్నా, అది శాంతంగా, వ్యూహాత్మకంగా, చర్చల ద్వారా మాత్రమే ఉంటుంది. ఆవేశంతో కూడిన నిర్ణయాలు తీసుకోం" అని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

# ఐవీఎఫ్ కోసం వెళ్తే.. సరోగసీ వైపు మళ్లింపు

ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న డాక్టర్ నమ్రతను ఐదు రోజుల పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతించింది. పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఈ కేసులోని అనేక కీలక అంశాలను వెల్లడించారు. సరోగసీ చికిత్స చేయకపోయినప్పటికీ, చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను డాక్టర్ నమ్రత మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు ఈ విషయాన్ని ఆమె అంగీకరించినట్లు నివేదికలో పేర్కొన్నారు.సరోగసీ పేరుతో భారీ మోసం పోలీసుల రిమాండ్ రిపోర్టులో వెల్లడైన వివరాలు ఈ మోసం యొక్క తీవ్రతను తెలియజేస్తున్నాయి. రాజస్థాన్ నుంచి వచ్చిన ఒక దంపతులను కూడా డాక్టర్ నమ్రత సరోగసీ విషయంలో మోసం చేసింది. వారు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో విషయం బయటపడుతుందని భయపడి నమ్రత తప్పించుకునే ప్రయత్నం చేసింది. కొంత సమయం ఇస్తే తన తప్పును సరిదిద్దుకుంటానని వారికి చెప్పింది. వారు వినకపోవడంతో తన కుమారుడితో కలిసి రాజస్థాన్ దంపతులను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.

### ఐవీఎఫ్ నుంచి సరోగసీకి మళ్లింపు

'సృష్టి' సెంటర్ సరోగసీ పేరుతో పెద్ద ఎత్తున మోసాలు చేసింది. ఐవీఎఫ్ (ఇన్-విట్రో ఫర్టిలైజేషన్) చికిత్స కోసం వచ్చే వారిని, సరోగసీ వైపు మళ్లించి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ఐవీఎఫ్ కంటే సరోగసీ చికిత్సకు అయ్యే ఖర్చు చాలా ఎక్కువ. ఈ వ్యత్యాసాన్ని ఆసరాగా చేసుకొని దంపతుల బలహీనతను సొమ్ము చేసుకున్నారు. ఈ మోసాలకు ఆంధ్రప్రదేశ్‌లోని కొంతమంది ఏఎన్ఎంల (ఆక్సిలియరీ నర్స్ మిడ్‌వైఫ్స్) సహాయం కూడా తీసుకున్నారని పోలీసులు గుర్తించారు. వీరు రోగులను సృష్టి సెంటర్‌కు పంపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది.

### గాంధీ ఆసుపత్రి డాక్టర్ సహకారం

గాంధీ ఆసుపత్రిలో పనిచేసే అనస్థీషియన్ డాక్టర్ సదానందం ఈ ముఠాకు పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. వైద్య వృత్తిలో ఉండి ఇలాంటి మోసాలకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

### పోలీస్ విచారణ, భవిష్యత్ చర్యలు

డాక్టర్ నమ్రతను ఐదు రోజుల కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఈ మోసాల వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకా ఎంతమంది దంపతులను మోసం చేశారు, ఎంత మొత్తంలో డబ్బు వసూలు చేశారు, ఈ కుంభకోణంలో ఇంకెవరైనా కీలక వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల నుంచి మరిన్ని వివరాలు సేకరించి, వారికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇటువంటి మోసపూరిత ఫెర్టిలిటీ సెంటర్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నమ్మకమైన, గుర్తింపు పొందిన ఆసుపత్రులు, సెంటర్లలోనే చికిత్స తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సంచలనాత్మక నిజాలు బయటపడే అవకాశం ఉంది.

## సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనపై

# ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, మరో 8 మంది ఆచూకీ లభ్యం కావడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. మృతుల ఆచూకీ లేని కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటివరకు చెల్లించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేలుడుకు గల కారణాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. భానూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలు పటిష్ఠంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా అమరావతి

అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్ ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

### బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

### సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతో పాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

### ఆరు దీవులలో రివర్ ఫ్రంట్‌లు ఏర్పాటు చేయాలి

అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్‌ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్ తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్ లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు సిద్ధం కండి

ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# శవాల గుట్టగా ధర్మస్థల

వెలుగు చూసింది. అది కూడా దశాబ్ద కాలం తర్వాత. ఆ నేరంలో భాగం పంచుకున్న ఓ వ్యక్తి బయటపెట్టిన వివరాలు తెలిస్తే షాక్‌కు గురవుతారు. శవాలను పాతిపెట్టిన వ్యక్తే ఇప్పుడు పశ్చాత్తాపంతో అసలు విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చాడు. భయపడి ధర్మస్థలను వీడి వేరే రాష్ట్రానికి వెళ్లిపోయిన ఆ వ్యక్తి మళ్లీ వచ్చి శవాలను పాతిపెట్టిన 13 ప్రాంతాలను చూపించడంతో తవ్వకాలు ప్రారంభమయ్యాయి.

ఈ తవ్వకాల్లో కీలక సాక్ష్యాలు అస్థిపంజరాల రూపంలో బయటపడుతున్నాయి. ఈ క్రమంలో ధర్మస్థల ఆలయ పట్టణంలో సామూహిక ఖననాలపై జరుగుతున్న దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఆరో ప్రాంతంలో మానవ అస్థిపంజర అవశేషాలను కనుగొంది. మాజీ పారిశుద్ధ్య కార్మికుడు చేసిన సంచలన ఆరోపణలను ధ్రువీకరించే ప్రయత్నించే భాగంగా ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు ఏ స్థలంలోనూ సాక్ష్యాలు లభించకపోగా.. అతడు చూపించిన ఆరో ప్రాంతంలో సాక్ష్యం లభించింది. ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పోలీసుల ప్రకారం లభ్యమైన ఈ అస్థిపంజర అవశేషాలు ఒక పురుషుడివి అయ్యే అవకాశం ఉంది. 1998 నుంచి 2014 మధ్యకాలం ధర్మస్థలలో మహిళలు, మైనర్ల మృతదేహాలను బలవంతంగా పూడ్చి పెట్టాలని లేదా దహనం చేయాలని తనను బలవంతం చేశారని.. వాటిలో చాలా వరకు లైంగిక వేధింపుల ఆనవాళ్లు ఉన్నాయని సదరు మాజీ పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. ఈ తీవ్ర ఆరోపణల నేపథ్యంలోనే సిట్ దర్యాప్తు ప్రారంభమైంది.

### విచారణలో కీలక మలుపు

ఘటనాస్థలిలో ఉన్న ఫోరెన్సిక్ బృందం లభ్యమైన అస్థిపంజర అవశేషాలను తదుపరి సమగ్ర దర్యాప్తు కోసం భద్రపరిచింది. మరిన్ని ఆధారాలను గుర్తించడంతో సహాయపడేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌ను కూడా ఆ ప్రాంతానికి తీసుకువచ్చారు. చాలా కాలం క్రితం జరిగిన సంఘటనలు కావడంతో.. కాలం, పర్యావరణ పరిస్థితుల కారణంగా ఎముకలు చెల్లాచెదురుగా ఉండవచ్చని భావించి, తవ్వకాలు మరింత విస్తృతం చేశారు.

సమాచారం అందించిన వ్యక్తి ఈ ఆరో ప్రాంతంలో రెండు మృతదేహాలను పూడ్చిపెట్టినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు అధికారులు ప్రస్తుతం ఈ అంచనాతోనే తమ విచారణను కొనసాగిస్తున్నారు. పోలీసు వర్గాల ప్రకారం.

లభ్యమైన అస్థిపంజర అవశేషాలు తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి. వీటితో పాటు సాక్ష్యాలను మరింత పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా తాడు, బట్టలు, ఒక ప్రింటర్, ఒక ల్యాపటాప్ వంటి అదనపు వస్తువులను కూడా ఈ ప్రదేశం నుంచి సేకరించారు. ఇవన్నీ దర్యాప్తులో కీలక పాత్ర పోషించనున్నాయి.

### మునుపటి తవ్వకాలు ఇలా

బుధవారం నాటికి ఈ కేసులో గుర్తించిన మొదటి 5 ప్రదేశాలలో మానవ అవశేషాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ ప్రాంతాల్లో మొదటిది నేత్రావతి నది ఒడ్డున ఉంది. ఈ ప్రాంతాన్ని సమాచారం అందించిన వ్యక్తి సమక్షంలోనే తవ్వారు. అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు, రెవెన్యూ శాఖ సిబ్బంది జేసీబీతో లోతుగా తవ్వకాలు జరిపినప్పటికీ ఆ స్థలం నీళ్లు వచ్చాయి తప్ప.. అక్కడ ఎటువంటి మానవ అవశేషాలు లభించలేదు. ఆరో ప్రాంతంలో లభ్యమైన ఈ మానవ అస్థిపంజర అవశేషాలు, సమాచారం ఇచ్చిన వ్యక్తి చేసిన వాదనలను ధ్రువీకరించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఈ ఆధారాలు ధర్మస్థల సామూహిక ఖననాల కేసు దర్యాప్తుకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయి.

# లిక్కర్ కేసు... నెక్స్ట్ అరెస్టులేనా

**విజయవాడ :** లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు.ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమీషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమీషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు చేయగా, కమీషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్స్ట్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు.వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలు రాబట్టాల్సి ఉందని అంటున్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్స్ట్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

## అమరావతిలో గోపిచంద్ అకాడమి

**విజయవాడ** ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చనే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చనే దానిపై చర్చించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ద్వారా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అండ్ అథ్లెట్ డెవలప్‌మెంట్ గురించి విలువైన సమాచారం అందిందంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ కనిపించడం.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన నేపథ్యంలో అమరావతిలో త్వరలోనే గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాట్లు మొదలవుతాయనే వార్తలు వస్తున్నాయి

## గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం

**అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతుంది. రాత్రంతా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో తెల్లారేసరికి మూడు రోడ్ల కూడలి మధ్యలో క్షుద్ర పూజలు చేసిన వస్తువులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని గమనించిన స్థానికులు హడలిపోతున్నారు.

నాగ పంచమి రోజున అతీత శక్తుల కోసం క్షుద్ర పూజలు చేసి ఉంటారని కొంతమంది భావిస్తుంటే, ఎవరి మీద అయినా కక్షతోనో లేక ఆధిపత్యం కోసమో ఈ పూజలు జరిగి ఉండొచ్చని మరికొందరు అనుకుంటున్నారు. ఎటువైపు నుంచిఎవరికి ముప్పు వస్తుందో అని మూఢ నమ్మకాలు ఉన్నవారు భయపడుతుంటే కొందరు యువకులు మూడు రోడ్ల కూడలిలో పెట్టి ఉంచిన క్షుద్ర పూజల వస్తువులను తగలబెట్టేశారు

గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఇలాంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చైతన్యం కలిగించి ఇలాంటి మూఢనమ్మకాల క్షుద్ర పూజలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి





తార్నాక(ప్రశ్న న్యూస్) విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఎసిపి జగన్ విద్యార్థులకు సూచించారు. తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ఇన్వెస్టిట్యూర్ సేర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.సి.పి. జగన్, పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం. బాలపరమేశ్వరావు లు పాల్గొన్నారు. విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జెస్ ను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి జగన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం అలవరచుకోవాలని వారి వారి బాధ్యతలను వారు నిర్వర్తించాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మంచి చదువులు చదివి బాధ్యతాయుతంగా భవిష్యత్తులో సమాజానికి మేలు చేసే విధంగా ప్రతీ విద్యార్థి పాటు పడాల్సిందిగా తెలిపారు. జియం గోపాల్ రెడ్డి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. ఎజియం బాలపరమేశ్వరావు మాట్లాడుతూ చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అభిరుచిగా అలవరచుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాల వారు ఇచ్చినటువంటి బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్%డ%డి.హెడ్ మనోహర్, హైస్కూల్ కో- ఆర్డినేటర్. ఆజాద్, ఈ చాంప్స్ ఆర్డి హెడ్ మహేశ్వరి, ఈ-చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ -కిడ్జ్. కో- ఆర్డినేటర్- నూర్, హైస్కూల్. ఎ.డి. సురేష్, ఈ చాంప్స్ వి.పి, షాహీన్, పిఈటి నరేష్, ఏఓ మహేందర్, ప్రజల సిబ్బంది పాల్గొన్నారు.

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ మధు మహేష్ జన్మదిన వేడుకలు

- సేవే లక్ష్యంగా ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలు స్వీకరించా
- ట్రస్ట్ సేవల్లో భాగస్వామ్యులైన దాతలందరికీ కృతజ్ఞతలు
- ట్రస్ట్ నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్
- విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన డాక్టర్ మధు మహేష్ నేతృత్వంలో "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్"పేరుతో కరోనా విపత్కర పరిస్థితుల్లో సామాజిక సేవలకు శ్రీకారం చుట్టారు. దాతల సహకారం, ట్రస్ట్ సభ్యుల సమిష్టి కృషితో గత 1560 రోజులుగా నిరంతరంగా అన్నదాన సేవలు, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం, వృద్ధులకు,యాచకులకు పాదరక్షలు,గొడుగులు, చేతికర్రలు,దుప్పట్లు,వస్త్రాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను ట్రస్ట్ నిర్వహిస్తోంది.గురువారం డాక్టర్ మధు మహేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. రోజువారీ అన్నదాన సేవల అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, "సేవే మా లక్ష్యం. ట్రస్ట్ సేవల్లో భాగస్వామ్యులైన ప్రతి దాతకు,ట్రస్ట్ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు," దాతల సహకారంతో,ట్రస్ట్ సభ్యుల సమన్వయం తో ట్రస్ట్ సేవలను నిరంతరంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.







# దొండపాటి మౌనం వెనుక మర్మం ఏంటి

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) దొండపాటి శ్రీనివాస్ జూలూరుపాడు రాజకీయాల్లో ఓ ట్రెండ్ సెట్టర్. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సామాజిక కార్యక్రమాలు చేసిన చరిత్ర గురించి ఎవరిని అడిగిన ఇలానే చెప్పేస్తారు. లోక్ సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఆయన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డి గెలుపుకు, తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఆయన చేసిన కృషి అందరికి తెలిసిందే. కానీ ఏమైందో ఏమో కొంత కాలంగా ఆయన మౌనం పాటిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు అంటిముట్టనట్టు దూరంగా ఉంటున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారా? లేక పార్టీ మారతారా అన్న విషయంపై ఆయన అభిమానులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు.
శ్రీనన్న మౌనానికి అర్థమేంటి? ఉంటారా? పార్టీ మారతారా? అని ఉత్కంఠతో చూస్తోంది జూలూరుపాడు కేడర్. ఈ మధ్య కాలంలో ఆయన ప్రత్యక్షంగా ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. దీంతో తమ నేత స్టాండ్ ఏమిటన్నది తెలియక ఆయన అభిమానులు అయోమయంలో పడ్డారు.

### కావాలని దూరం పెడుతున్నారా ?

కొత్త, పాత నాయకులు కలిసిస్తేనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అందరు కలిసి ముందుకు సాగాలని అధిష్టానంతో పాటుగా, సీఎం, మంత్రులు ఒకటికి పదిసార్లు చెబుతున్న క్షేత్రస్థాయిలో ఇది జరుగుతున్నట్టు కనిపించడం లేదు. పార్టీ అధికారిక, అనధికారిక కార్యక్రమాలకు దొండపాటి శ్రీనివాస రావుకు ఆహ్వానం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఇదే క్రమంలో ఆయన ప్రస్థానం ఎటు అనేది జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మండలంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన అన్న అని పిలిస్తే నేనున్నా అంటూ సహాయం చేసేందుకు ముందుండే దొండపాటి శ్రీనివాసరావు ప్రస్తుతం కేవలం సహాయ కార్యకలాపాలకు తప్ప రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉండటంపై పలువురు బహిరంగంగా చర్చిస్తున్నారు. ఆయన లేని లోటు రాబోయే స్థానిక ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు దొండపాటిని



బుజ్జగించాలని కోరుతున్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారుల కసరత్తు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు అధికారులు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. సిరిసిల్ల నుండి కరీంనగర్ వెళ్లే రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించారు.వేములవాడ మండలం నాంపల్లి కూడలి, రుద్రవరం,బోయినిపల్లి మండలం ఆరెపల్లి, కొదురుపాక కూడలి,ఆరెపల్లి వంతెన,వెంకట్రావుపల్లె వరకు రహదారిని తనిఖీ చేసి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించారు.ఈ ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ లైట్స్, సోలార్ లైట్లు,హజార్డ్ మార్కర్లు,వేగ నియంత్రణ చర్యలు అమలు చేయడానికి స్థలాలను ఎంపిక చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు, రహదారి-భవనాలు శాఖ డిప్యూటీ ఇంజనీర్ శాంతయ్య, ఏఈఈ నవ్య,వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 2న బీసీల మహాధర్నకు తరలిరండి : రాజు నేత



తార్నాక(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు బీసీలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగంటి రాజు నేత పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా బీసీలను మోసాలకు గురి చేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని రాజునేత ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా హలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం బీసీలందరూ సమాయత్తం కావాలని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తాము ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని తెలిపారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతామని అన్నారు ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42% రిజర్వేషన్లలో 10% ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని రాజు నేత అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో సమానమైన వాటా దక్కేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధించేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ దేశానికి ప్రధానమంత్రి ఒక బీసీగా ఉన్న నరేంద్ర మోడీ గారు బీసీల అందరికీ పెద్దన్న పాత్ర పోషిస్తూ గత 11 ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీసీలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బిజెపి పార్టీని అని తెలిపారు. కాబట్టి బీసీలంతా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ వైపే ముగ్గు చూపుతున్నారని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) 3, 4,5 తేదీల్లో సులూరుపేటలో జరిగేటటువంటి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ తోట్ట 0బేడు మండలం సిపిఐ మండల మహాసభ స్థానిక కార్యాలయంలో రుద్రపాకు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురువయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చాక విపరీతంగా పెట్రోలు డీజిల్ గ్యాస్ మరియు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచడం జరిగిందన్నారు సామాన్య మధ్య ప్రజలు కొన్ని తినే పరిస్థితిలో లేని విధంగా ధరల మీద ధరలు పెంచుకుంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం కోసం ఎన్ని కలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరు పథకాలు సంవత్సరం పై గడుస్తున్న ఏ పథకం అమలు కాలేదని డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరములు పేదల పక్షాన నిలబడి ప్రజా వ్యతిరేక విధానాలపై మహోన్నతరమైన పోరాట0 చేసి న పార్టీ ఎర్ర జెండా అని తెలియజేశారు గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మూడు సంవత్సరములకు ఒకసారి మహాసభలను నిర్వహించుకుని కార్యాచరణ తీసుకొని పోరాటానికి ముందుకు పోవడానికి తిరుపతి జిల్లా రెండవ మహాసభలో సూళ్లూరుపేట పట్టణంలో 3.4.5 తేదీలలో జరిగే సభలకు పార్టీ కార్యకర్తలు వ్యవసాయ కార్మికులు రైతులు విద్యార్థులు యువజనులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లు మించల శివకుమార్ రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మనీ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ఏ ఐ టి యు సి నాయకులు జనార్ధన్ మురళి నరసింహారావు బత్తయ్య వెంకట్ సుబ్బమ్మ కృష్ణమ్మ పరశురాం మునికృష్ణ లక్ష్మి ధనమ్మ అమరావతి తదితరులు పాల్గొన్నారు అనంతరం 18 మంది తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# డివిజన్ అభివృద్ధే నా ధ్యేయం

# మేధావుల బాటలో ముద్దం





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రస్తుత సమాజంలో ప్రజల మనస్సును గెలువాలంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు.పరిపూర్ణమైనా నాయకుడు కావాలంటే చుట్టూ వై ఫై లా సమస్యలు చక్కర్లు కొడుతుంటాయి. ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ తెలివితో గమ్యం చేరెవాడే అసలు సిసలైనానేత. అలాగే కష్టం విలువ తెలిసిన వారు సప్తసముద్రాలు ఈదుతారు.సమస్యలను పరిష్కరించాలంటే సాహసోపేతమైన నిర్ణయాలతో పాటు మేధస్సు కూడా చాలా అవసరం. ప్రస్తుత రాజకీయాలు కులం, ధనమే శాసిస్తున్నాయి.ఈ నేపథ్యంలో స్థానికంగా అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించడానికి ఎన్ని అవస్థలు పడుతుంటారో నేతలు. ఒక్కోక్క సందర్భాల్లో మంచి వాళ్ళు సైతం శత్రువుగా మారుతారు.ఇదిలా ఉంటే కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో గత మూడు పర్యాయాలుగా బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ గా ముద్దం నర్సింహా యాదవ్ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందికి నిన్న గురువారం ఉదయం తన నివాసంలో జిహెచ్ఎంసి హెల్త్ అండ్ శానిటేషన్ సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలుఅందజేశారు.అలాగే హాస్మత్ పేట హరిజన బస్తీలో పాదయాత్ర చేస్తూ ప్రజల సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు.వర్షం కురిసినప్పుడు నాలాలో నీరు దిగువకు పోకుండా మా ప్రాంతాన్ని చెరువును తలిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయం పై సంఘటన స్థలంలోనే ఇంజనీర్లతో చర్చించి నాలా బాక్స్ మాదిరిగా నిర్మించి,మురుగు, వర్షం నీరు సాఫీగా దిగువకు పోయేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు కార్పొరేటర్.అదిగాక మానస సరోవర్ వెనుక భాగాన ఉన్న హనుమాన్ నగర్ వేల్ఫర్ అసోసియేషన్ కాలనీలో పాదయాత్ర చేసి అక్కడి సమస్యలు ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేక మోకాలేత్తు నీళ్ళు నిలిచి పోతున్నాయని కాలనీ వాసులు ముద్దం దృష్టికి తీసుకెళ్లారు. యుద్ధప్రాదిపదికన స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఈఈ గోవర్ధన్ గౌడ్,ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ అధికారులకు కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో భారసా సీనియర్ నేత గడ్డం నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి,జవాన్ రాజు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలతో సమావేశం

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో విఆర్ఓ గెస్ట్ హౌస్ లో ఆర్డీవో మరియు ఎపిఐఐసి జెడ్ ఎమ్ అధ్యక్షతన ఈరోజు శ్రీకాళహస్తిలో ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలతో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా పి-ఫోర్ పథకం అమలు గురించి చర్చించడం జరిగింది. ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు సి ఎస్ ఆర్ నిధులను నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగించాలని పి-ఫోర్ పథకంలో భాగస్వాములై పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి యొక్క సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలని కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది.

## జగన్ హిట్లర్ పరిపాలన చేయకు.



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) హిట్లర్ పరిపాలన తెచ్చింది జగనే సుబ్బయ్య మాట్లాడుతూ హిట్లర్ పాలన తెచ్చింది జగనే చంద్రబాబునాయుడు కాదు భూమన కరుణాకర్ రెడ్డి అది తెలుసుకోండి అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండల సభ్యులు.ఏం.సుబ్బయ్య అన్నారు. 2019 నుంచి 2024 దాకా ఈ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చింది వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాంట్లో భాగంగా తిరుపతిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను ఆరోజు శాసనసభ్యులుగా ఉన్నటువంటి భూమా కరుణాకర్ రెడ్డి చిత్రహింసల గురి చేశారన్నారు.ప్రతి ఒక్కరు పైన బైండోవర్ కేసులు పెట్టి. మర్డర్ కేసులు పెట్టి అత్యా నేరాల కింద అరెస్టు చేసి ఎంతోమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకులను జైల్లో పెట్టించింది ఆరోజు మీరు కాదా అని హెద్దేవా చేశారు.ఈరోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈరోజు భూమన కరుణాకర్ రెడ్డి చెప్తా ఉంటే చాలా సిగ్గుచేటుగా ఉంది . ఒక్కసారి మీరు వెనక్కి వెళ్లి చూసుకుంటే చాలా మంచిది. ఇంకొకసారి చంద్రబాబు నాయుడు గురించి గానీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం గురించి గానీ తప్పుగా మాట్లాడితే మేము కూడా ఊరుకునేది లేదన్నారు.

## మేడ్చల్ లోని సమస్యలను పరిష్కరించండి

### మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత జెల్లీ శైలజ హరినాథ్ వినతి



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్, బిజెపి నేతలు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని అనేక కాలనీలలో ప్రజలు తీవ్రమైన మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చినప్పటికీ, నీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీటిని అందించడం మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ, ఈ విషయంలో నిరాశ ఎదురవుతోందని తెలిపారు. ఇదేవిధంగామున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకటి రాజ్యమేలుతోందని రాత్రి సమయాల్లో ప్రజలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారని ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇది దొంగతనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అనేక కాలనీలలో చెత్త సేకరించే వాహనాలు సక్రమంగా రాకపోవడం వల్ల వీధులు ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారంతో నిండిపోయి మురికి కూపాలుగా పేరుకుపోయిన చెత్త దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని తెలిపారు. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశంఉందని. పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యం గా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటిపైనా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన, ఎలాంటి ఫలితం లేకుంటే పోయిందని, సమస్యల తీవ్రతను గుర్తించి, తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో ని చెరువుల సుందరీకరణ అభివృద్ధి పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు,పటేల్ కుంట, రామాంతపూర్ పెద్ద చెరువు, రామంతపూర్ చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువులను చూసి పనులు ప్రారంభిస్తానని తెలిపారు. రామంతపూర్ డివిజన్లోని చెరువును పరిశీలిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని రామంతపూర్ పెద్ద చెరువు,చిన్న చెరువు ను కబ్జా కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల లో నిర్మాణాలు చేపట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రంగనాథ్ కు కాలనీ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్, కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో ముందుంటా: దారం వెంకటేష్ గుప్తా



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దారం వెంకటేష్ గుప్తా ఎన్నికైన సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి సేవా కార్యక్రమాల్లో ముందుండే వెంకటేష్ గుప్త కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, ఎవరికైనా ఆపద ఉందంటే తన పనిని వదులుకొని సహాయం చేయడంలోను వెనకాడని వెంకటేష్ గుప్తా సేవలను గుర్తించి వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు సంఘం పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దారం వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ సంఘం అభివృద్ధిలో ముందుంటానని, నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెంకట్ రెడ్డి నగర్ అభివృద్ధి కార్యక్రమంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీసరి శంకర్, అసోసియేషన్ సభ్యులు అనిల్ గౌడ్, మల్లేష్ గౌడ్, గడ్డం వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

### జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ ధర్పల్లి మండలం లో ఉన్న ప్రైవేట్ డీలర్స్ సొసైటీ గోదాం లలో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. మండలం లో రైతులకి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లాకి ప్రతిరోజు యూరియా వస్తుందని మన మండలం లో 282టన్నుల యూరియా ఉందని యూరియా కి ఎటువంటి కొరతలేదని రైతులు అవసరం మేరకే కొనుగోలు చేయాలనీ సూచించారు.పంటకి నానో యూరియా వాడటం వలన భూమి ఆరోగ్యం గా ఉంటుంది, దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతులు అవసరానికి మించి కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృటించవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి జే వెంకటేష్, ఏ ఈ ఓ లావణ్య ఉన్నారు.

### జగ్గారావుపల్లిలో క్షయ వ్యాధిపై

## అవగాహన కార్యక్రమం

- క్షయ బాధితులకు 6 నెలల ఉచిత చికిత్స...ఉచిత మందులు
- విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు : డాక్టర్ శిరీష




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని జగ్గారావుపల్లి గ్రామంలో గురువారం క్షయవ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శిరీష నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ,షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగ తాగే వారిలో క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు.రెండు వారాలకుపైగా దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 78 మంది పైగా వ్యక్తులకు టీబీ స్క్రీనింగ్ నిర్వహించగా, 15 మంది అనుమానితుల నుండి తెమడ నమూనాలు సేకరించి ల్యాబ్‌కి పంపించామని, అదనంగా, 6 మంది సింటామెటిక్ వ్యక్తులను ఎక్స్‌రే కోసం సిరిసిల్ల మెడికల్ కాలేజీ రేడియాలజీ ల్యాబ్‌కి పంపించడం జరిగిందని, క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు ఉచితంగా పరీక్షలు, చికిత్స,మందులు అందజేస్తామని, అలాగే "నిక్షయ్ పోషన్" ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.1,000 పౌష్టికాహారం కోసం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరవింద్, కృప, (ఎస్టీఎస్)గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాశ్, ఆరోగ్య కార్యకర్త పద్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అధికారం కోసం కదులుతున్న అడుగులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఘనంగాద సన్మానించిన మాజీ సర్పంచులు
- శ్రీధర్ బాబు ఆశీస్సులతో మంథని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుడుదుల వెంకన్న నియామకం



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా శ్రీధర్ బాబు ఆశీస్సులతో కుడుదుల వెంకన్నను నామినేట్ చేయడం ప్రజలు హర్షించదగ్గ విషయమని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజానీకం మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు సమిష్టిగా ముందుకువెలితేనే అభివృద్ధి సాధ్యమని శ్రీధర్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు దశ దిశ నిర్దేశించారు పదవులు వస్తుంటాయి పోతుంటాయి ప్రజల్లో మంచి నమ్మకం కలిగిన వ్యక్తిగా ప్రజల ఆదరాభిమానాలు చూరగొని పని చేసినప్పుడే నాయకునికి ప్రజల్లో గౌరవం పెరుగుతుందని వారు కొనియాడారు శ్రీధర్ బాబు నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యవసాయదారులకు అండదండగా ఉండి వారి యొక్క బాగోగులను చూసుకుంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కుడుదల వెంకన్న పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అందరూ కలిసి కుడుదుల వెంకన్నను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని బీసీ సెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ కర్ణ కృష్ణ, మంథని టౌన్ అధ్యక్షుడు పెంటరీ రాజు, ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగళ్ళ శ్రీనివాస్, ఆరేళ్ల కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొని ఘనంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బాక్సాఫీస్ చూపు 'కింగ్డమ్' వైపు

భారీ అంచనాలతో కింగ్డమ్ థియేటర్లలో అడుగు పెట్టేసింది. యుఎస్ ప్రీమియర్ షోల నుంచి మంచి రిపోర్టులు రావడం శుభ పరిణామం. ఇండియాలో ఏడు గంటల నుంచి ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మధ్యాన్నానికి క్లారిటీ వచ్చేస్తుంది. తక్కువ టైం ఉన్నా సరే ఎక్కువ ప్రమోషన్లు చేసుకోవడంలో టీమ్ సక్సెసయ్యింది. ముఖ్యంగా ట్రైలర్ కట్ ని డిజైన్ చేసిన తీరు అంచనాలు పెంచింది. ఏదో రెగ్యులర్ మూవీ అనిపించకుండా ఇంటెన్స్ డ్రామా క్రియేట్ చేశారన్న అభిప్రాయం ఆడియన్స్ లో కలిగింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ లోనే ట్రెండ్ చూపించడం సాధ్యమయ్యింది.ప్రీమియర్లతో అర మిలియన్ దాటేసిన కింగ్డమ్ ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే మాత్రం రెండు వారాల పాటు వసూళ్లను కొల్లగొట్టేయొచ్చు.

హరిహర వీరమల్లు ఫలితం తేలిపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు దీని మీదే ఉన్నాయి. థియేటర్ ఆక్యుపెన్సీలు అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితిలో విజయ్ దేవరకొండ తిరిగి హౌస్ ఫుల్స్ పెడతాడనే అభిప్రాయం బయ్యర్ వర్గాల్లో బలంగా ఉంది. గత ఫ్లాపుల ప్రభావం లేకుండా విజయ్ దేవరకొండకు గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్ రవిచందర్ అండగా నిలబడ్డారు. దానికి తోడు సితార ఎంటర్ టైన్మెంట్స్ మార్కెటింగ్ చాలా ప్లస్ అయ్యింది. సరిగ్గా పధ్నాలుగు రోజుల టైం కింగ్డమ్ కు ఉంది. ఆగస్ట్ 14 కూలీ, వార్ 2 వచ్చేనాటికి వాతావరణం మారిపోతుంది. జూనియర్ ఎన్టీఆర్, రజనీకాంత్ ల మీదకు ఫోకస్ షిఫ్ట్ అయిపోతుంది. ఎంత పాజిటివ్ టాక్ వచ్చినా సరే కింగ్డమ్ ఆలోగానే గరిష్టంగా వసూళ్లు రాబట్టేయాలి. టాక్ బాగుంటే బ్రేక్ ఈవెన్ తో లాభాలు కూడా పెద్ద కష్టమేమీ కాదు. వంద కోట్ల గ్రాస్ వస్తే ఈజీగా గట్టెక్కొచ్చు.

# సర్దార్ కష్టాలు చూస్తే జాలేస్తుంది



బాలీవుడ్ లో ఇప్పుడు మినిమమ్ గ్యారెంటీ హిట్స్ ఉన్న హీరో అజయ్ దేవగన్. బడ్జెట్, జానర్ ఎంతైనా, ఏదైనా పెట్టుబడిని సేఫ్ గా ఇవ్వగలుగుతున్నాడు. అలాంటి స్టార్ హీరో కొత్త సినిమాకు కష్టాలు రావడమంటే విచిత్రమేగా. ఆగస్ట్ 1 అంటే ఇంకో రెండు రోజుల్లో సన్నాఫ్ సర్దార్ 2 విడుదల కాబోతోంది. మొదటి భాగం మన సునీల్ మర్యాదరామన్నకు రీమేక్. ఇప్పుడీ సీక్వెల్ పూర్తిగా కొత్త కథతో రాసుకున్నారు. సర్దార్ విదేశాలకు వెళ్తే ఏమవుతుందని పాయింట్ మీద రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ట్రైలర్ మీద ఆశించిన స్పందన రాకపోగా ట్రోలింగ్ కు గురయ్యింది. ఇదిలా ఉండగా సన్నాఫ్ సర్దార్ 2కి దేశవ్యాప్తంగా థియేటర్ల కొరత ఎదురయ్యిందట. ఎందుకంటే అయిదు వందల కోట్ల వైపు పరుగులు పెడుతున్న సైయారా బాక్సాఫీస్ వద్ద ఇంకా స్ట్రాంగ్ గా ఉండటంతో ఎగ్జిబిటర్లు మూడో వారంలోనూ దాన్ని కొనసాగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇంకోవైపు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ అనూహ్యంగా పికప్ అయిపోయి భాషతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో రికార్డు వసూళ్లు రాబడుతోంది. దీన్ని తీసేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ఇష్టపడటం లేదు. దక్షిణాదిలో విజయ్ దేవరకొండ కింగ్డమ్ వల్ల మల్టీప్లెక్సుల్లోనూ అవసరమైన స్క్రీన్లు దొరకడం లేదు. ఇవన్నీ ఒక ఎత్తైతే సన్నాఫ్ సర్దార్ 2కి బజ్ లేకపోవడం గమనించిన నిర్మాతలు మొదటి రోజే టికెట్ల మీద 50 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. కాకపోతే రెండు కొంటేనే ఈ ఆఫర్ వర్తిస్తుంది. సింపుల్ గా చెప్పాలంటే వన్ ప్లస్ వన్ అన్నమాట. ఇంకో ట్విస్ట్ ఏంటంటే సన్నాఫ్ సర్దార్ 2 తో పాటుగా త్రిప్తి డిమ్రి ధఢక్ 2ని పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడటం అంటే ఇదే. దెబ్బకు అజయ్ దేవగన్ బొమ్మకు ఇండియా వైడ్ కేవలం వెయ్యి స్క్రీన్లే దొరికాయని ముంబై టాక్. అదిరిపోయిందనే పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే తప్ప సన్నాఫ్ సర్దార్ 2 గట్టెక్కడం కష్టమని విశ్లేషకుల మాట.

# హిందీ సినిమా కష్టం..!




ఒకప్పుడు కోలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడిగా ఉండేవాడు మురుగదాస్. తమిళంలో ఆయన రూపొందించిన రమణ, గజిని, కత్తి, తుపాకి సినిమాలు మామూలు హిట్లు కాదు. 'రమణ' తెలుగులోకి 'ఠాగూర్' పేరుతో రీమేక్ అయి ఇక్కడ ఇండస్ట్రీ హిట్ అయింది. 'గజిని' తెలుగులోకి అనువాదమై ఇక్కడా బ్లాక్ బస్టర్ అయింది. హిందీలో మురుగదాసే డైరెక్ట్ చేయగా.. అక్కడా భారీ విజయాన్నందుకుంది. దీంతో ఇటు తెలుగులో, అటు హిందీలోనూ ఆయనకు అభిమానులు ఏర్పడ్డారు. తెలుగులో తర్వాత మెగాస్టార్ చిరంజీవితో మురుగదాస్ తీసిన 'స్టాలిన్' ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఐతే గత కొన్నేళ్లుగా మురుగదాస్‌కు అస్సలు కలిసి రావడం లేదు. తెలుగులో 'స్పైడర్', హిందీలో 'సికందర్' దారుణమైన ఫలితాన్నందుకున్నాయి. తమిళంలో దర్బార్ కూడా సరిగా ఆడలేదు. 'సికందర్' రిజల్ట్ చూశాక మురుగదాస్ పనైపోయిందని తేల్చేశారంతా. ఐతే తమిళంలో శివకార్తికేయన్ హీరోగా రూపొందిస్తున్న 'మదరాసి'తో బౌన్స్ బ్యాక్ అవుతానని ధీమాగా ఉన్నాడు మురుగ. ఈ సందర్భంగా ఆయన ఒక ఇంటర్వ్యూలో తమిళేతర భాషల్లో అనుకున్నంతగా తాను సక్సెస్ కాకపోవడంపై మాట్లాడారు. తాను వేరే భాషలకు, ముఖ్యంగా హిందీకి వెళ్తే సినిమా తీయడంలో హ్యాండిక్యాప్డ్ అయిపోతానని చెప్పాడు. "నా మాతృభాషలో సినిమాలు తీయడం నాకు సులువు. ఇక్కడి వారికి ఎలాంటి కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే క్యాప్షన్ల మీదా నాకు అవగాహన ఉంది. ఇక్కడి యువత అభిరుచులేంటో తెలుసు. కానీ వేరే భాషలకు వెళ్తే కష్టం. తెలుగు వరకు కొంత పర్వాలేదు. కానీ హిందీ సంగతి వేరు. నేను స్క్రిప్టు ఇస్తాను. వాళ్లు దాన్ని ఇంగ్లిష్‌లోకి, తర్వాత హిందీలోకి అనువదిస్తారు.


# రాజమౌళి టార్గెట్ పుట్టినరోజు కాదు



ఇంకో పది రోజుల్లో ఆగస్ట్ 9 మహేష్ బాబు పుట్టినరోజు రానుంది. అభిమానులు సహజంగానే ఎస్ఎస్ఎంబి 29 అప్డేట్ గురించి ఎదురు చూస్తారు. కానీ ఈసారి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ఉండదని రెండు రోజుల క్రితమే క్లారిటీ వచ్చేయడంతో అతడు రీ రిలీజ్ తోనే సర్దుకోక తప్పదు. దానికి అనుగుణంగానే ఫ్యాన్స్ ఓ రేంజ్ లో దానికి పబ్లిసిటీ ఇస్తున్నారు. చూస్తుంటే స్ట్రెయిట్ సినిమా రేంజ్ లో హడావుడి జరగడం ఖాయమే. ఖలేజా రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఇదిలా ఉంచితే అసలు రాజమౌళి మహేష్ బర్త్ డేని ఎందుకు సీరియస్ గా తీసుకోలేదనే పాయింట్ కొద్దాం. నిజానికి జక్కన్న మనసులో ఇప్పట్లో ఎలాంటి అప్డేట్ ఇచ్చే ఉద్దేశంలో లేదట. ఎలాగూ 2027 రిలీజ్ కాబట్టి కావాలంటే వచ్చే సంవత్సరం మహేష్ పుట్టినరోజుకి టీజర్ వదలొచ్చనే ప్లానింగ్ లో ఉన్నారట. ఇప్పటిదాకా కనీసం పూజా కార్యక్రమాల వీడియో కూడా బయటికి రాలేదు. ఎందుకయ్యా అంటే ఎస్ఎస్ఎంబి 29 కోసం పలు అంతర్జాతీయ సంస్థలు కొలాబరేషన్ కోసం ప్రయత్నిస్తున్నాయి. వాటితో డీల్స్ చేసుకుని హాలీవుడ్ కంపెనీ టైఅప్ ద్వారా ఆస్కార్ మార్గాలు మరింత సుగమం చేసుకోవాలనేది రాజమౌళి మాస్టర్ ప్లాన్. అది ఖరారు అయ్యే దాకా అఫీషియల్ గా టీమ్ నుంచి ప్రెస్ మీట్లు వగైరాలు ఉండవు.

అందుకే దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీదే ఈ ప్యాన్ ఇండియా మూవీ రూపొందుతున్నా ఇప్పటిదాకా ఒక పోస్టర్ కానీ ప్రొడక్షన్ హౌస్ తరఫున ఒక ట్విట్టర్ హ్యాండిల్ కానీ మొదలుపెట్టలేదు. పార్ట్నర్స్ అందరూ లాకయ్యాక అప్పుడు ఒక గ్రాండ్ ఈవెంట్ ద్వారా మొత్తం వివరాలు వెల్లడిస్తారు. అప్పటిదాకా ఫ్యాన్స్ కి లాంగ్ వెయిటింగ్ తప్పదు.

# నాగార్జున క్షమాపణలు చెప్పారు



1998లో చంద్రలేఖ సినిమాలో నాగార్జున, రమ్యకృష్ణతో ఇషా కొప్పికర్ నటించారు. ఈ సినిమాకు కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు చెంపదెబ్బలు సన్నివేశాన్ని ఇషా కొప్పికర్ గుర్తు చేశారు. చంద్ర లేఖ సినిమా తనకు రెండో సినిమా, హీరో నాగార్జున తన చెంపపై గట్టిగా కొట్టే సన్నివేశం ఉందని, ఆయన తనపై నెమ్మదిగా కొట్టడంతో సన్నివేశం సరిగా రాలేదని, దీంతో మరోసారి గట్టిగా కొట్టమని నాగార్జున చెప్పానని వివరించారు. నాగార్జున అలా తన చెంపపై 15 సార్లు కొట్టారని, అప్పటికే తన చెంప కందిపోవడంతో పాటు వాతలు కూడా పడ్డాయని పేర్కొన్నారు. నాగార్జున తన దగ్గరికి వచ్చి క్షమాపణలు చెప్పారు, కానీ తానే వద్దని వారించానని గుర్తు చేస్తూ నవ్వుకున్నారు. సన్నివేశం డిమాండ్ చేస్తే ఇలాంటివి సహజమని ఇషా చెప్పుకొచ్చారు. 1997లో వైఫ్ ఆఫ్ వరప్రసాద్ సినిమాలో తొలిసారిగా అతిథి పాత్రలో ఇషా నటించారు. నాగార్జునతో సినిమా చేసిన తరువాత హిందీ, తమిళ, తెలుగు, కన్నడ భాషలలో ఆమె 50కు పైగా సినిమాలలో నటించి మెప్పించారు. పలు వెబ్ సిరీస్‌లో నటించి ప్రేక్షకులను అలరించారు. 2017లో నిఖిల్ హీరో తెరకెక్కిన కేశవ మూవీలో కూడా నటించారు.

# మాస్ జాతర రాకలో మార్పుంటుందా ?

మాస్ మహారాజా రవితేజ మాస్ జాతర ఆగస్ట్ 27 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు కొన్ని వారాల క్రితమే అధికారిక ప్రకటన ఇచ్చారు. నిజానికి ఇది ఏప్రిల్ లో రావాల్సిన సినిమా. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఒకసారి కాంపిటీషన్, మరోసారి శ్రీలీల డేట్లు అందుబాటులో లేకపోవడం, ఇంకోసారి పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కావడం ఇలా రకరకాల అడ్డంకులు ఎదురయ్యాయి. ఇటీవలే రవితేజ తండ్రి కాలం చేయడంతో మరోసారి విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఊహించని విషాదం కావడంతో మాస్ రాజా సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. పైగా శ్రీలీల కాల్ షీట్లు లేవట.చేతిలో చూస్తేనేమో నెల రోజులు కూడా టైం లేదు. ఈలోగా ఫస్ట్ కాపీ సిద్ధం చేసి, రీ రికార్డింగ్, సెన్సార్, ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్, ప్రమోషన్ వగైరా సవాలక్ష పనులన్నీ చూసుకోవాలి. ఇది తీవ్ర ఒత్తిడికి దారి తీస్తుంది. అసలే సితార బృందం కింగ్డమ్ హడావిడిలో ఉంది. ఓ వారం దాకా దాని వ్యవహారాలు కొనసాగుతాయి. అటుపై నాగవంశీ వార్ 2 తాలూకు డిస్ట్రిబ్యూషన్, థియేటర్ రిలీజ్ వ్యవహారాల మీద దృష్టిపెట్టాలి. పెద్ద మొత్తం కాబట్టి ఆషామాషీగా వేరొకరికి అప్పజెప్పలేరు. ఇంత టైట్ షెడ్యూల్ లో మాస్ జాతర మీద ఫోకస్ పెట్టడం సులభం కాదు. అందుకే ప్రెజర్ తీసుకోకూడదని అనుకుంటున్నారట. అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు కానీ ఒకవేళ నిజమైతే మాత్రం దసరాకు వెళ్ళాల్సి ఉంటుంది. అయితే ఓజి, అఖండ 2, కాంతార 2తో పండగ సీజన్ ఆల్రెడీ ప్యాక్ అయ్యి ఉంది. ఎవరైనా తప్పుకుంటే అప్పుడో స్లాట్ తీసుకోవచ్చు. కానీ అంత సులభంగా జరిగేలా కనిపించడం లేదు.



## మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్



మంథని( ప్రశ్న న్యూస్) సిఐటియు అనుబంధ సంఘమైన మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్ గురువారం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంథని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ సందర్భంగా సభ్యులంతా కలిసి గడిపెల్లి మల్లేష్ ను ఎన్నుకున్నట్లు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గడిపల్లి మల్లేష్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నామని ఇకముందు సైతం తమ హక్కులను పరిరక్షించుకుంటామన్నారు..ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తనను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న కార్మికులకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలోనే గౌరవ అధ్యక్షులుగా బూడిద గణేష్, చింతల గోవింద్, ప్రధాన కార్యదర్శిగా చిప్పకూర్తి చందు, గౌరవ సలహాదారులుగా వడ్లకొండ దేవేందర్, ఇరుగాల వేణును ఎన్నుకున్నారు. గడి పెల్లి మల్లేష్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

# అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వతో పాటు 50 మంది బీఆర్ఎస్ మహిళా నేతలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు**

- కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాను.
- ఇకపై వారు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, వారి బాగోగులు పార్టీ చూసుకుంటుంది.
- ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.






- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం రూ.20 వేల కోట్లను కేటాయించారు.
- లోన్, భీమా, ప్రమాద భీమా వంటి పథకాలను ప్రవేశపెట్టారు.
- బీసీలకు కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు.

చేరిక సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల వారికి అండగా నిలుస్తుంది. ప్రజాసేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలోకి రావాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం అందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కు పై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి




మంథని( ప్రశ్న న్యూస్) ఓటు హక్కు పై విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం ప్రముఖ పాఠశాల కాకతీయ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. పాఠశాలోని విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి, స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ సెక్రటరీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థుల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి భావి తరాలకు అందించడం ఎంతో అవసరమని ఓటు హక్కు గొప్పతనని ఆయన వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే పాఠశాలలో ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని, ప్రపంచంలో భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం అని, ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. కాకతీయ పాఠశాలలో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలోని నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి ఎన్నికల నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. కౌంటింగ్ అనంతరం స్కూల్ హెడ్ బాయ్ గా సాయిరాం రెడ్డి, హెడ్ గర్ల్ గా ధన శ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా వరుణ్, డిసిప్లిన్ కమిటీ మెంబర్ గా శ్రీనిధి ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల బోధన బోదనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నాలయ ఇద్దరు ఉద్యోగుల ఉద్యోగ విరమణ

**ఘనంగా వీడ్కోలు..! ఘన సన్మానం...!!**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సహాయక ఇంజనీర్ (సివిల్)గా విధులు నిర్వహిస్తున్న ఆర్. లక్ష్మణ్ రావు,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి బదిలీపై వేములవాడలో విధులు నిర్వహిస్తున్న జి. లక్ష్మణ్ లు గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రాధాబాయి ఇరువురికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,స్వామివారి చిత్రపటాలు, లడ్డూ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఈఈలు, డీఈఈలు, ఏఈలు, తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయ మహా కుంభాభిషేకం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** గణపతి ఆలయ మహా కుంభాభిషేకం.మహోత్సవంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి శ్రీకాళహస్తి మండలం, విశాల్ లక్ష్మీ నగర్ నందు నూతనంగా నిర్మించిన విజయ గణపతి దేవాలయ మహా కుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నవీన్, ఆంటోనీ, పురుషోత్తం, మౌలా, పుట్టారెడ్డి, విజయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాల కలలు సాకారం

- సీఎం రేవంత్ రెడ్డి, విప్ ఆది లపై అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు లావణ్య
- ఇందిరమ్మ ఇల్లు - పల్లిమక్త దంపతుల స్వప్నం సాకారం




వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, కొనరావుపేట మండలం, పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని లావణ్య-నరహరి దంపతులు అనేక సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరవడంతో ఆ కల నెరవేరింది. ఇల్లు నిర్మాణంలో భాగంగా కడప పెట్టుకునే శుభసందర్భంగా వారు గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలతో పూజల్లో పాల్గొని తమ కృతజ్ఞతను, అభిమానాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాల కలలు నిజమవుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ స్కూల్ హాస్టల్స్ ని కాపాడుకుందాం ఏ ఐ ఎస్ ఎఫ్ విన్నపం. శ్రీకాళహస్తిలోని ఎస్సీ బాయ్స్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు వారికి శ్రీకాళహస్తి దేవస్థానానికి అనుసంధానమైన స్కిట్ నర్సింగ్ కాలేజ్ బస్సును పొద్దున స్కూల్ కి వెళ్లడానికి సాయంత్రం హాస్టల్ దగ్గర వదలడానికి ఏర్పాటు చేయాలని ఏఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ సమీకృత ప్రభుత్వ బాలుర వసతి గృహము ఎస్ సి శ్రీకాళహస్తి నందు ఈ ప్రభుత్వంలో వసతులన్నీ కల్పించినప్పటికీ పాఠశాలలు వసతి గృహమునకు దూరముగా ఉండుటచేత తల్లిదండ్రులు తమ పిల్లలను వసతిగృహములో చేర్చుటకు ఆసక్తి చూపడంలేదు.దీనివల్ల వసతిగృహములో విద్యార్థులు కరువయ్యారు.హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి వసతులు ఉపయోగించుకోవడానికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న స్కిట్ నర్సింగ్ కళాశాల కి సంబంధించిన వ్యాన్ ను ఉదయం స్కూల్ సమయం ప్రకారం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ నుండి ఆర్ పి బి ఎస్ హై స్కూల్ మరియు బాబు అగ్రహారం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం స్కూల్ దగ్గర వదలడానికి మరియు స్కూల్ దగ్గర నుంచి హాస్టల్ దగ్గరికి తీసుకురావడానికి ఆ వెహికల్ నీ ఉపయోగించుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరియు అంత పెద్ద బిల్డింగ్ నిరోపయోగంగా ఉండడం కూడా సబబు కాదని మీ దయతో ఈ పేద విద్యార్థులకు ఈ యొక్క సహాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శివ ,అభి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాజన్న సన్నిధిలోకి రాగానే ఆలయ అర్చకులు,వేద పండితులు ఎస్పీకి వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం తర్వాత ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించగా, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న తూడి లచ్చన్న

- మృతుని దహన సంస్కారాల కోసం రూ.10 వేలు అందజేత




గంగాధర,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం,మల్లాపూర్ గ్రామానికి చెందిన చెల్లోజి శంకరయ్య అనే వ్యక్తి మరణించగా ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మానవతా దృక్పథంతో తన వంతు సాయంగా దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థికసాయాన్ని తన టీఎల్ యువసేన సభ్యుల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి,మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు తూడి లచ్చన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏఎంసి చైర్మన్ వెంకన్న ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించినారు. గురువారం మంథని ఏఎంసి కార్యాలయంలో వెంకన్నకు టోపీ బహుకరించినారు. డైరెక్టర్లు కన్నెబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంకటేష్ లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ద్వారా తగిన గుర్తింపు లభించిందని అన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకన్న ను ఏఎంసి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పర్శవేని మోహన్, ఆరెల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



అంబర్ పేట (ప్రశ్న న్యూస్)అంబర్ పేట్ గౌడ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం చైర్మన్ బత్తిని రవీందర్ గౌడ్ అధ్యక్షుడు పంజాల గిరిధర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. అంబర్ పేట్ గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సంఘం కార్యాలయంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ్ లు సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గౌడ్ కులస్తుల సమస్యలను పరిష్కారానికి తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నదిపల్లి శ్రీహరి గౌడ్, బింది మల్లికార్జున్ గౌడ్, మలక్ పేట సతీష్ ఆనంద్ గౌడ్, రుద్రగోని శ్రీధర్ గౌడ్ , సంయుక్త కార్యదర్శులు పంజాల మహేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్ , కార్యనిర్వహణ కార్యదర్శులు రంగ ప్రదీప్ గౌడ్, మారేడ్పల్లి రోహిత్ రాజు గౌడ్, కోశాధికారి చెరుకు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అడుగేస్తే మడుగే

## ముఖ్యమంత్రి మా రోడ్ల దుస్థితిని చూడండి

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం సరే, కాంగ్రెస్ ప్రభుత్వంలోను అదే అలసత్వం
- గుంతలు కూడా పూడ్చలేని దైన్యస్థితిలో ప్రభుత్వం
- ప్రజల పాట్లు పట్టని నాయకులు, అధికారులు
- 5 నిమిషాల ప్రయాణానికి గంట సమయం
- కోఠి నుండి సంతోష్ నగర్ వరకు నరకప్రాయంగా మారిన రహధారి
- సైదాబాద్ ఫ్లైఓవర్ఒ నిర్మాణంతో అతలాకులమైన పరిస్థితి. ప్రత్యమ్నయ ఏర్పాట్లు చేయని అధికారులు
- చాలాన్ల వేటలో నిమగ్నమైన ట్రాఫిక్ పోలీసులు. జాడేలేని ట్రాఫిక్ నియంత్రణ
- మీ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి ఎక్కడుంది. కేవలం ప్రకటనలకే పరిమితమా.?
- ప్రభుత్వ ప్రతిష్టతను దిగజార్చుతున్న నగర రోడ్లు



**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**

ఇటీవల కురుస్తున్న వర్షాలతో విశ్వనగరం రేసులో దూసుకుపోతున్న హైదరాబాద్ మహనగర రోడ్లు దుర్బర స్థితిలో కొట్టుమిట్టాడు తున్నాయి. గుంతలు, అసమాన ఉపరితలాలు, బురద కొట్టుకుపోయిన రోడ్లుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇలాంటి రోడ్లుపై ప్రయాణాలతో నిండు జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయి. అలాగే వాహనాలకు నష్టం జరగడమే కాక ప్రయాణ సమయం పెరగడానికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా నిర్మాణంలో ఉన్న సైదాబాద్ ఫ్లైఓవర్ తో చంచల్ గూడ నుండి సంతోష్ నగర్ వరకు వెళ్ళే రహదారి పరిస్థితి అత్యంత దుర్బరంగా మారింది. ఫ్లైఓవర్ నిర్మాణం దృష్టా ఈ మార్గంలో ప్రత్యమ్నయ ఏర్పాట్లు చేయకపోవడంతో ఇరుకు మార్గంలో పడిలేస్తు ప్రయాణిస్తున్న జనాలపై ట్రాఫిక్ పోలీసులు చాలాన్ల వేట చేయడం దురదృష్టకరం. 5 నిమిషాల ప్రయాణానికి గంటల తరబడి అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణిస్తున్న వాహణదారులపై చాలాన్లమోత మోగిస్తుండడంతో ప్రభుత్వ తీరుపై వాహనాదారుల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాలకు ఈ రహధారంతా పూర్తిగా బురదమయంగా మారి నిత్యం ఈ దారిలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. బురదలో నానా తంటాలు పడాల్సి వస్తోందని అంటున్నారు. రహదారులు అభివృద్ధికి పట్టుగొమ్మలు అంటారు కాని రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న వర్షాలతోఅలాంటి రోడ్లన్ని పూర్తిగా పాడైపోయి ఆర్ధిక వ్యవస్థకు ఆయువు



పట్టులాంటి రహదారులు అధ్వానంగా మారాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అడుగేస్తే మడుగే అనేంతలా పరిస్థితి ఉంది. అసలిక్కడ రోడ్డు ఉందా అనిపించేలా ఉంది పరిస్థితి. లెక్కలేనన్ని రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులపై పాలకులు చేస్తున్న వన్ని డాంబికాలే. కేవలం ఎంఎల్ఏలు, మంత్రులు, ముఖ్యమంత్రి నివాసముండే ప్రాంతాలలో రోడ్లు, మౌళిక సదుపాయలు చేసుకున్నంత మాత్రాన నగరం అభివృద్ధి చెందినట్లు కాదని,ఏదో సాధించామని, ప్రకటనలు చేస్తు సంవత్సరాల తరబడి జనాలకు ఇబ్బందులు సృష్టించడం ఎంత వరకు సమంజసమో పాలకులు గ్రహించాలని ప్రజలు కోరుచున్నారు. రోడ్ల మరమ్మత్తులు కొత్త రోడ్లు అన్న పేరుతో కోట్ల డబ్బు అక్రమార్కుల పాలవుతుంది కానీ ప్రజలకు నాణ్యమైన రోడ్లు ఏర్పాటు జరగడం లేదు కనీసం మరమ్మత్తులైన నాణ్యతతో చేస్తారా అంటే అది అసలకి దిక్కులేదు అన్నట్లుగా నగర రోడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. గతంలో రోడ్ల మరమ్మతులకు వర్షాలు అడ్డుగా ఉన్నాయని చెప్పుకొచ్చిన ప్రభుత్వం నేడు మరమత్తులు చేయలేక చేతులెత్తేయడం



దురదుష్టకరం. ఇదంతా చూస్తే ఇప్పట్లో రోడ్డు కష్టాలు తీరే రోజులు కనుచూపు మేర కనిపించడం లేదని, యధావిధిగా రోడ్డు కష్టాలు కొనసాగించక తప్పదని ప్రజలు నైరాశ్యంలో మునిగిపోయారు. గతుకుల రోడ్లపై ప్రయాణించడంతో సమయాభావంతో పాటు ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగాను జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్న రహదారుణాల'పై ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు కోరుచున్నారు. అదేవిధంగా మరమ్మత్తుల పేరుతో నాసిరకం రోడ్డు పనులు చేస్తూ కోట్లు సంపాదిస్తున్న కాంట్రాక్టర్లు అధికారులపై దృష్టి సారించి ప్రజలకు నాణ్యమైన రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏళ్ల తరబడి ఒకే జిల్లాలో పాతుకుపోయిన డిఎఫ్ఓలు

## - అడవుల అభివృద్ధి కుంటుపాటు

- అడవులను కాపాడేక్రమంలో ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్న విధానాలు
- సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా ఏళ్లతరబడి జిల్లాల్లో తిష్టవేసిన డీఎఫ్ఓ లు
- ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎఫ్ఓ ల బదిలీలు చేపట్టాలని డిమాండ్
- అడవులను అభివృద్ధి చేయడంలో విఫలమైతున్న వైనం
- కిందిస్థాయి సిబ్బంది, అధికారులపై వేధింపులకు గురిచేస్తున్న డి.ఎఫ్.ఓలు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల జిల్లా అటవీ అధికారులు (డీఎఫ్ఓ లు) గత పలు సంవత్సరాలుగా బదిలీలు లేకుండా అదే జిల్లాలో పాతుకుపోయి కొనసాగుతున్నారు. సర్వీస్ నిబంధనల ప్రకారం ఒక జిల్లాలో డిఎఫ్ఓ గరిష్టంగా మూడు సంవత్సరాలపాటు మాత్రమే పని చేయాలి. అయితే ఈ నిబంధనను విస్మరించి కొందరు అధికారులు రాజకీయ నాయకుల మంత్రుల అండదండలతో దశాబ్దకాలంగా అదే చోట విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కొంతమంది డి ఎఫ్ ఓ లు ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో పైరవీలు చేసుకుని ఒకే స్థానంలో సంవత్సరాల కొద్ది విధులు నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్వప్రయోజనాల కోసం ఒకే స్థానంలో సంవత్సరాలకు ఉంది ఉండడం వల్ల అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని పేరుకు అడవి పరిరక్షణ అంటూ వాళ్ళు చేస్తున్న పనులు వేరే రకంగా ఉన్నాయని కిందిస్థాయి అధికారులు సిబ్బంది చర్చించుకుంటున్నారు.

### అటవీ అభివృద్ధి ఆగిపోయింది..

దీర్ఘకాలంగా ఒకే చోట కొనసాగుతున్న కారణంగా కొందరు అధికారులు పనితీరు పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానిక సిబ్బంది, పర్యావరణ సంస్థలు ఆరోపిస్తున్నాయి. అడవుల అభివృద్ధి, వృక్షవాటికలు,వన్యప్రాణి సంరక్షణ వంటి ముఖ్యమైన కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. కొంతమంది డిఎఫ్ఓలు హైదరాబాదులో నివాసం ఉండడంతో స్థానికంగా విధులు నిర్వహించకుండా హైదరాబాదులో తిష్ట వేసి అయిన



అధికారులు వారి సిబ్బంది అడవిపై ఆధారపడే పశు పాలకులు,గిరిజనులపై కఠినంగా వ్యవహరిస్తున్నారని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. అడవుల చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు అడవులపై ఆధారపడడం అడవుల నుండి సేకరించిన మొక్కలతో మందులు చేయడం జరుగుతుంది. అయితే అడవి శాఖా సిబ్బంది అధికారులు వాళ్లే అడుగులను పరిరక్షిస్తున్నట్లు ఓవరాక్షన్ చేస్తూ చుట్టుపక్క గ్రామాల ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొత్తరకం చెట్లు నాటడం కాదు కానీ రక్షణ పేరుతో చుట్టుపక్క గ్రామాల ప్రజలపై కొత్త కొత్త నిబంధనలు పెట్టి ఎండిపోయి రాలిపోయే ఆకులను కూడా తీసుకుపోకుండా ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు బాబోతున్నారు. "అడవిని కాపాడటం తప్పు కాదు, కానీ ఆ అడవిపైనే జీవనాధారంగా ఉన్న ప్రజలపై కఠిన చర్యలు తీసుకోవడం మానవతా విరుద్ధం" అని స్థానికులు పేర్కొంటున్నారు. చివరికి ఆయుర్వేద వైద్యులను కూడా మొక్కల కోసం రాకుండా కొంతమంది అధికారులు మూర?ంగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

వీలు చేసుకుంటూ సంవత్సరాలు కొద్ది ఒకే స్థానంలో ఉండడం జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి.

### ప్రజలతో విభేదాలు పెరుగుతున్నాయి..

అడవుల సంరక్షణ పేరుతో డిఎఫ్ఓలు,

### సమన్వయం లోపం - సిబ్బందిలో అసంతృప్తి..

పలు జిల్లాల్లో డీఎఫ్ఓల తీరు సక్రమంగా లేక కింది స్థాయి అటవీ అధికారులు, సిబ్బందితో సమన్వయం లోపించడంతో పనితీరు దెబ్బతింటోంది. సిబ్బంది ఉత్సాహం తగ్గిపోవడం వలన అటవీ అభివృద్ధి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. ప్రభుత్వం నుండి కోట్లు నిధులు వస్తున్న అడవులు మాత్రం అభివృద్ధి చెందడం లేదని మరి నిధులు ఎలా స్వాహా అవుతున్నాయో శాఖ మంత్రి కే తెలియాలి.

### ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి..

అటవీ శాఖలో పారదర్శకత, సమర్థత కోసం డిఎఫ్ఓల బదిలీలు అత్యవసరం,అనివార్యం అని పలువురు పర్యావరణవేత్తలు,పలు స్వచ్ఛంద సంస్థలు అభిప్రాయపడుతున్నాయి.

కొత్త అధికారులు, కొత్త ఆలోచనలు రావడం వలన అడవుల అభివృద్ధి పునరుజ్జీవం పొందుతుందని కొంతమంది అధికారులతో చాలా మొక్కలు అయినాయని వాటిని కాపాడడంలో డిఎఫ్ఓ లు పూర్తిగా విఫలం చెందారు. వారు సూచిస్తున్నారు. డిఎఫ్ఓల దీర్ఘకాల పదవీకాలంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,అడవుల అభివృద్ధి, ప్రజల జీవనాధారాన్ని కాపాడాలని పలువురు నిపుణులు కోరుతున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎలక్టోరల్ కాలేజీ లిస్ట్ రెడీ




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)**భారత ఉప రాష్ట్రపతిగా ఉన్న జగ్ దీప్ ధన్ ఖడ్ ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈ విషయాన్ని వెల్లడించింది. త్వరలోనే ఈ లిస్ట్ ను ప్రకటిస్తామని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో పాటు నామినేటెడ్ మెంబర్లతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా అందుబాటులో ఉంటుంది. అనారోగ్య కారణల వల్ల ఉప రాష్ట్రపతి పదవికి జగ్ దీప్ ధన్ ఖడ్ ఇటీవల రిజైన్ చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. దీంతో, కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక చేపట్టాల్సి వస్తోంది. ధన్ ఖడ్ తన పదవీ కాలం ముగియడానికి రెండేళ్ల ముందే రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం 2027 ఆగస్టు 10తో ముగియాల్సి ఉంది.

## వరదల్లో కొట్టుకుపోయిన రూ. 12 కోట్ల గోల్డ్



**చైనా (ప్రశ్న న్యూస్)** చైనాను కొద్దిరోజులుగా భారీ వర్షాలు డిస్టర్బ్ చేస్తున్నాయి. కుండపోత వానల కారణంగా ఫ్లడ్స్ సంభవిస్తున్నాయి. దీంతో, ప్రజల డైలీ లైఫ్ స్తంభించిపోయింది. వానలు, వరదల వల్ల భారీగా ఆస్తి నష్టం కలిగింది. ఫ్లడ్స్ కారణంగా షాంగ్జీ ప్రావిన్స్ లోని ఓ గోల్డ్ షాప్ నీట మునిగింది. భారీగా నీరు చేరడంతో అందులోని జ్యూవెల్లరీ కొట్టుకుపోయింది. బంగారం, వెండి ఆభరణాలు వాటిలో ఉన్నాయి. రీసెంట్ గా ఈ ఇన్సిడెంట్ జరిగింది. గోల్డ్ షాప్ ఓనర్ ఎప్పటిలాగే ఆ రోజు కూడా దుకాణాన్ని తెరిచారు. కొద్దిసేపటికే వరద నీరు ఒక్కసారిగా లోపలికి వచ్చింది. సడెన్ గా ఉధృతి పెరిగింది. దీంతో షాప్ లోని సేఫ్ బాక్స్ తో పాటు జ్యువెలరీ నీటిలో కొట్టుకుపోయాయి. వాటి విలువ 10 మిలియన్ యువాన్లు ఉంటుందని అంచనా. మన కరెన్సీలో అది దాదాపు 12 కోట్ల రూపాయలు. బంగారం కొట్టుకుపోయిన వార్త తెలియగానే స్థానికులు అక్కడ గుమిగూడారు. వీధుల్లో చేరి గోల్డ్ కోసం వెతికారు. ఈ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కొంతమంది దొరికిన గోల్డ్, సిల్వర్ జ్యువెలరీని స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చేశారు.

## నయా బ్లడ్ గ్రూప్ సీఆర్ఐబీ



**బెంగళూరు (ప్రశ్న న్యూస్):** వరల్డ్ లోనే మరో కొత్త రకం బ్లడ్ గ్రూప్ బయటపడింది. బెంగళూరుకు చెందిన 38 ఏళ్ల మహిళలో దీన్ని గుర్తించారు. హార్ట్ సర్జరీ కోసం ఆమె 10 నెలల క్రితం కోలార్ జిల్లాలోని హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. పేషెంట్ ను పరీక్షించిన డాక్టర్లు తనదు ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అని ముందుగా భావించారు. కానీ ట్రీట్ మెంట్ టైమ్ లో అది మ్యాచ్ కాలేదు. ఇతర రక్త వర్గాలతో పోల్చి చూశారు. అవి కూడా సరిపోలేదు.దీంతో ఆ మహిళ బ్లడ్ ను టెస్ట్ ల కోసం బ్రిస్టల్ లోని ఇంటర్నేషనల్ బ్లడ్ గ్రూప్ రిఫరెన్స్ ల్యాబ్ కు పంపించారు. అక్కడ శాస్త్రవేత్తలు దాదాపు 10 నెలల పాటు స్టడీ చేశారు. క్రోమర్ సిస్టమ్ లో కొత్త యాంటీ జెన్ ఉన్నట్టు గుర్తించారు. ఈ యాంటీజెన్ ప్రపంచంలోనే తొలిసారిగా బయటపడింది. దీంతో, ఆ మహిళది అత్యంత అరుదైన బ్లడ్ గా తేల్చారు. దీనికి సీఆర్ఐబీగా పేరు పెట్టారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588